# పాల్వంచ సొసైటీలో 1.26 కోట్ల రైతు రుణమాఫీ

4 లో

- రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
శుక్రవారం 26, జూలై 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# భట్టి బడ్జెట్‌పై భిన్నస్వరం..

- ముగ్గురు మంత్రులున్న జిల్లాకు ఆ స్థాయిలో కేటాయింపుల్లేవన్న టాక్
- సీతారామకు కనీసం రూ.3వేల కోట్లు కేటాయించలేదన్న విమర్శ
- దళిత బంధు ఊసేలేదని విమర్శలు
- మైదాన ప్రాంతంతో పాటు ఏజెన్సీకి అంతగా కేటాయింపులేవు
- సాగునీటి ప్రాజెక్టులకు కంటి తుడుపు చర్యలేనా..?





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్ర ఆర్థిక మంత్రిగా, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎంగా ఉన్న మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా కొన్ని రాజకీయ పార్టీలు కొంత వరకూ మేలే కానీ, సంక్షేమానికి కేటాయింపలు చేసిన నిధులు నిజంగా ఖర్చు

## ఇరిగేషన్, విద్య, వైద్య రంగాలకు తగ్గిన కేటాయింపులు



- సీతారామ ప్రాజెక్టుకు అరకొర కేటాయింపులు
- సంక్షేమానికి కేటాయించిన నిధులు ఖర్చు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

2 లో



## ఉద్యోగుల ఆరోగ్యంపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ...

- కలెక్టర్ ఆదేశాలతో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో మెడికల్ క్యాంప్
- స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్న పాలనాధికారి
- కలెక్టర్‌కు కృతజ్ఞతలు... టీఎన్జీఓస్ నేతలు అఫ్జల్ హసన్, ఆర్ వీ ఎస్ సాగర్

3 లో

## మహిళా ఆర్థికాభివృద్ధికి అద్దం పట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్

- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య హర్షం

5 లో

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

- రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు ఎస్ఎఫ్ఐ పిలుపు

4 లో

## ఇరిగేషన్, విద్య, వైద్య రంగాలకు తగ్గిన కేటాయింపులు

- సీతారామ ప్రాజెక్టుకు అరకొర కేటాయింపులు
- సంక్షేమానికి కేటాయించిన నిధులు ఖర్చు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** గురువారం నాడు తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2024%-%25 బడ్జెట్‌లో నీటిపారుదల, విద్య, వైద్య రంగాలకు గత బడ్జెట్లకంటే బాగా కేటాయింపులు తగ్గించారు. సీతారామ ప్రాజెక్టుకు అరకొరగా నిధులు కేటాయించారు. ఈ కేటాయింపులు చూసినట్లయితే 2030 నాటికి కూడా ఈ ప్రాజెక్టు పూర్తిఅయ్యే అవకాశాలు లేవు. ప్రాజెక్టుకు, నిర్వహణకు కలిపి 791 కోట్లు మాత్రమే కేటాయించారని, దీనిలో నిర్వహణకే అధిక మొత్తం ఖర్చు చేయబడతాయి. ప్రాజెక్టు నిర్మాణం నత్తనడకన సాగే అవకాశం ఉంది. అలాగే విద్య, వైద్య రంగాలు సామాన్యుడికి అందకుండా పోయాయి. ఈ రంగాలలో కార్పొరేట్ దోపిడీ పెరిగింది. అందరికీ విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించే విధంగా కేటాయింపులు చేసి సామాన్యులకు అందుబాటులోకి తేవాల్సిన ప్రభుత్వం గతానికంటే భారీగా కేటాయింపులు తగ్గించారు. విద్య, వైద్యం అందరికీ అందితేనే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుంది. సంక్షేమ రంగానికి కేటాయింపులు గతం కంటే పెరిగాయి. ఈ పద్దు కింద కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు చేయాలి. సాధారణంగా సంక్షేమం పేరుతో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ రంగాలకు కేటాయిస్తూనే ఆ నిధులు ఖర్చు చేయకుండా దారిమళ్ళించే పద్ధతి గతం నుండి అమలు జరుగుతుంది. అలా కాకుండా పూర్తిగా ఖర్చు చేయాలి. వ్యవసాయ రంగానికి, రైతు కూలీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావాలంటే 80 వేల కోట్ల రూ.లకు పైగా అవసరమవుతాయి. కానీ 72 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. వీటిని పూర్తిగా ఖర్చు చేసినా సరిపోవు. పైగా పూర్తిగా ఖర్చు చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలి. అందుకనుగుణంగా బడ్జెట్‌లో సవరణలు చేసి, నిధులు కేటాయించాలి. సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా, మహబూబాబాద్ జిల్లాలలో 9 లక్షల ఎకరాలకు పైగా సాగయ్యే అవకాశం ఉందని, అలాంటి ప్రాజెక్టు 2007 నుండి నత్త నడకన సాగుతుంది. తెలంగాణ వచ్చినా సాకారం కాలేదు. మంత్రులు చెప్పే మాటలకు, బడ్జెట్ కేటాయింపులకు ఏ మాత్రం పొంతన లేదు. కనుక దీనిని సవరించి సీతారామ ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో కనీసం 3 వేల కోట్లు కేటాయించాలి.

# భట్టి బడ్జెట్‌పై భిన్న స్వరం..

(మొదటిపేజీ తరువాయి..)

చేస్తారా..? అనే సంశయాన్ని వామపక్ష పార్టీల నేతలు వెలిబుచ్చుతున్నారు. మరి కొన్ని రాజకీయ పార్టీలు ప్రధానంగా బీఆర్ఎస్, బీజేపీలు ఉమ్మడి జిల్లాకు జరిగిన కేటాయింపులు ఏమాత్రం సరిపోవన్న విమర్శలు చేస్తున్నారు. ప్రధానంగా రాష్ట్ర బడ్జెట్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రధానంగా ఆదివాసీ, గిరిజనులు ఎక్కువగా ఉన్న భద్రాద్రిజిల్లాలోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లైన సీతారామ, ఇతర సాగునీటి ప్రాజెక్టులకు అంతగా కేటాయింపులు జరగలేదన్న వాదన వినిపిస్తోంది. డిప్యూటీ సీఎంగా, రాష్ట్ర ఆర్థిక మంత్రిగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులు పరిశీలిస్తే.. ప్రధాన రంగమైన వ్యవసాయం, అనుబంధ రంగాలకు 72,659 కోట్లు కేటాయించారు. హార్టికల్చర్-737, పశుసంవర్ధక శాఖ-19080, మహాలక్ష్మి ఉచిత రవాణా-723, గృహజ్యోతి-2418, ప్రజాపంపిణీ వ్యవస్థ-3836, పంచాయతీ రాజ్-29816, మహిళా శక్తి క్యాంటీన్ -50, ఎస్సీ ,ఎస్టీ సంక్షేమం-17000, మైనారిటీ సంక్షేమం-3000, బీసీ సంక్షేమం-9200, వైద్య ఆరోగ్యం-11468, విద్యుత్-16410, అడవులు ,పర్యావరణం-1064, ఐటీ-774, నీటి పారుదల -22301, విద్య-21292, హోంశాఖ-9564, నీటి పారుదల శాఖకి 22,301 కోట్లు కేటాయించారు. రాష్ట్ర బడ్జెట్ లో ప్రతిష్ఠాత్మకమైన దళితుల ఆర్థికాభివృద్ధిని కాంక్షించేలా దళిత బంధు లేకుండా చేశారన్న విమర్శలు వచ్చాయి. సీతారామను ఇంకెప్పుడు పూర్తిచేస్తారు..? ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాల్లోని సుమారు పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు ప్రస్తుత బడ్జెట్‌లో రూ.687 కోట్లు, రెండో ఫేజ్‌కు రూ.111కోట్లు కేటాయించారు. కానీ ఈ నిధులు ఏమాత్రం సరిపోవన్న చర్చ జరుగుతోంది. ఇలా అయితే సీతారామ ప్రాజెక్టు ఇంకా దశాబ్దకాలం అయినా పూర్తికాదన్న వాదన వినిపిస్తున్నారు. దీంతో పాటు ప్రధాన సాగునీటి వనరులైన ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు అంతగా జరగలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి, మధిర, వైరా, కొత్తగూడెం, పినపాక, భద్రాచలం, ఇల్లందు, అశ్వారావుపేట నియోజకవర్గాల్లోని సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని రాజకీయ పార్టీల ప్రతినిధులు విమర్శలు చేస్తున్నారు.

# గిరిజన హామీలకు తిలోదకాలిచ్చిన రాష్ట్ర బడ్జెట్

### తెలంగాణ గిరిజన సంఘం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు ఇచ్చిన హామీలన్నిటినీ 100 రోజుల్లో అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి బడ్జెట్ లో ఒక్క హామీకి కూడా నిధులు కేటాయించకుండా గిరిజనులకు మోసం చేసిందని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మనాయక్, ఆర్ శ్రీరాం నాయక్ లు ఒక ప్రకటనలు విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్, మ్యానిఫెస్టోలలో గిరిజనులకు 15 రకాల హామీలు ఇచ్చిందని అన్నారు. హామీలలో కొన్నిటినైనా అమలు చేయడానికి ఈ బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూసిన గిరిజనులకు గుండు సున్నా ఇచ్చి ద్రోహం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా ఏమీ లేదని నిరూపించిందన్నారు. ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో గిరిజన సంక్షేమానికి 17,056 కోట్లు కేటాయించామని గొప్పగా చెప్పడం వాస్తవం కాదని అన్నారు. గిరిజన సంక్షేమానికి ప్రగతి పద్దులో వాస్తవ కేటాయింపులు 14,457 మాత్రమేనని తెలిపారు. సబ్ ప్లాన్ నిధుల్లో ఇతర శాఖలలో కేటాయించిన వాటిని గిరిజన సంక్షేమ శాఖలో కలిపి పెంచామని చెప్పి అంకెల గారడీకి పాల్పడిందని అన్నారు. బడ్జెట్లో గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయించాల్సిన సబ్ ప్లాన్ నిధుల కేటాయింపుల్లో కూడా తీవ్ర



అన్యాయం జరిగిందన్నారు. మొత్తం రాష్ట్ర రెవెన్యూ వ్యయం 2,20,945 లక్షల కోట్లలో గిరిజనుల జనాభా నిష్పత్తి 10శాతం ప్రకారం 22వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా గిరిజన సంక్షేమానికి కేటాయించిన నిధులతో కలిపి కేవలం 17,056 కోట్లు మాత్రమే కేటాయించడం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటమేనని అన్నారు. ట్రై కార్ సంస్థ ద్వారా గిరిజనులందరికీ 90 శాతం సబ్సిడీతో రుణాలు అందిస్తామన్న ప్రభుత్వం గత ప్రభుత్వం కేటాయించిన 426 కోట్లలో తగ్గించి ఈ ప్రభుత్వం బడ్జెట్లో కేవలం 300 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. చేవెళ్ల డిక్లరేషన్లో అంబేద్కర్ అభయహస్తం పేరుతో ప్రతి గిరిజన కుటుంబానికి గిరిజన బంధు తరహాలో 12 లక్షల రుణ సౌకర్యం



కల్పిస్తామన్న హామీకి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. సమ్మక్క సారక్క గ్రామీణ అభివృద్ధి పథకం కింద ప్రతి గూడెం, తండా గ్రామపంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షల రూపాయలు ఇచ్చే విధంగా బడ్జెట్లో కేటాయింపులు చేస్తామన్న హామీని గాలికి వదిలేసారని ఆరోపించారు. మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధి కోసం ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన 5 ఐటిడిఏలను ఏర్పాటు చేస్తామన్న హామీకి బడ్జెట్లో కేటాయింపులే చేయలేదన్నారు. గిరిజనులకు ప్రత్యేకంగా హక్కుల కమిషన్ ఏర్పాటు వంటి హామీలపై కనీస గ్యారెంటీ కూడా ఇవ్వకుండా గిరిజనులకు మోసం చేసిందన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్యంపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ...

- కలెక్టర్ అదేశాలతో వైద్య అరోగ్య శాఖ ఆద్వర్యంలో మెడికల్ క్యాంప్
- స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్న పాలనాధికారి
- కలెక్టర్‌కు కృతజ్ఞతలు... టీఎన్జీఓస్ నేతలు అఫ్జల్ హసన్, ఆర్ వీ ఎస్ సాగర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంకల్పించి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించడం జరిగింది. ఇట్టి ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించడంతో పాటు, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అధికారులు, ఉద్యోగుల హెల్త్ ఫ్రొఫైల్ రూపకల్పనపై వైద్యాధికారులు కలెక్టర్ సూచనలు చేశారు. ప్రత్యేక వైద్య శిబిరంలో అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కేంద్రాలు, శాంపిల్ కలెక్షన్ కేంద్రాలు, ఉద్యోగులు కన్సల్టేషన్ చేసేందుకు వీలుగా వైద్యులను అందుబాటులో ఉంచారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఉద్యోగిని వైద్యులు పరీక్షించి, వారి మెడికల్ హిస్టరీ తెలుసుకొని అవసరమైన పరీక్షలు చేశారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో అధికారులు, ఉద్యోగులకు సిబిపి (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) పరీక్ష నిర్వహించి హిమోగ్లోబిన్ రక్త కణాల సంఖ్య, తెల్ల రక్త కణాల వివరాలను, ఆర్.బి.ఎస్. (రాండమ్ బ్లడ్ షుగర్) ద్వారా మధు మేహం స్థాయి, ఎల్.ఎఫ్.టి. ద్వారా కాలేయ పనితీరు, ఆర్.ఎఫ్.టి. పరీక్ష ద్వారా కిడ్నీల పనితీరు, థైరాయిడ్ ప్రొఫైల్ లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు, ఈసీజీ, కాల్షియం, బి12, డి3 మొదలగు పరీక్షలను నిర్వహించడం జరిగింది. పరీక్షల ద్వారా వచ్చిన ఫలితాలు వారి వారి మొబైల్ లకు వాట్సాప్ ద్వారా పంపడం, ఫలితాల ప్రకారం పాటించాల్సిన డైట్ వివరాలు, చేయాల్సిన మెడిటేషన్, తీసుకోవాల్సిన మందులపై వైద్య నిపుణులతో అవసరమైన సహకారం, సలహాలను అందజేయడం జరుగుతుంది. గురువారం నాటి ప్రత్యేక వైద్య శిబిరానికి 287 మంది పురుష, 140 మంది మహిళా ఉద్యోగులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో 102 మందికి



మధుమేహం, బీపీ పరీక్షలు, 85 మందికి ఈసీజి పరీక్షలు నిర్వహించారు. 346 మందికి వివిధ పరీక్షల నిమిత్తం రక్త నమూనాలు సేకరించారు.

ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు మాట్లాడుతూ, తాము ఆరోగ్యవంతంగా ఉండేలా, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. వైద్య పరీక్షల వలన



వైద్య అధికారుల సూచనలతో భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉంటూ, తమ విధులను సమర్థవంతంగా నిర్వహించగలుగుతామని అన్నారు. ఉద్యోగుల ఆరోగ్య నిమిత్తం ప్రత్యేక శ్రద్ధతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గతంలో సైతం పరీక్షలు నిర్వహించామని ప్రస్తుతం మరో సారి జిల్లా ఆసుపత్రిలో పని చేసే ఫిజిషియన్ తో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరానికి కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్యలు, అధికారులు, ఉద్యోగులందరూ వినియోగించుకున్నార ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్ లు తెలిపారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, జిల్లా ఆసుపత్రి ఫిజిషియన్లు, గైనకాలజిస్టులు, వివిధ విభాగాల స్పెషలిస్టులు, వైద్యాధికారులు, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతాభివందనాలు టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా బాధ్యులు అఫ్జల్ హసన్, ఆర్‌వీఎస్ సాగర్**



ఐడిఓసిలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఆరోగ్య సమస్యలు పరిష్కార దిశగా ఐడీఓసీలో ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఉద్యోగులందరికీ ఆరోగ్య సమస్యల పరిష్కారం అయ్యేటట్లు టెస్టులు మరియు ఈసీజీ సౌకర్యం ఏర్పాటు చేసి కావలసిన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేసినందుకు ప్రత్యేకంగా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు, అదనపు కలెక్టర్ మసూద్ నాయక్ కు, డి ఎం హెచ్ మాలతికి, డి సి ఎస్ రాజ శేఖర్ గౌడ్ కి శిబిరంలో పాల్గొన్న గౌరవ డాక్టర్లు అందరికీ మరియు సిబ్బంది అందరికీ పేరుపేరునా టి ఎన్ జి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ కార్యదర్శ ఆర్ వి ఎస్ సాగర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి జివిఎస్ ప్రసాదరావు టీఎన్జీఎస్ ఐ డి ఓ సి ఇంచార్జ్ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు తెలియజేశారు. ప్రతి ఒక్క ఉద్యోగి తమ వ్యక్తిగత ఆరోగ్యం మరియు కుటుంబ సభ్యులు ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ఆరోగ్య సూత్రాలు పాటించాలని కోరారు గౌరవ కలెక్టర్ ఉద్యోగుల సౌకర్యార్థం ఐడిఓసి లో నూతనంగా బస్సు షెల్టర్ నిర్మిస్తున్నందుకు మరియు ఐడిఓసిలో బ్యాంకు మరియు ఎటిఎం ఏర్పాటు చేస్తున్నందుకు ప్రత్యేకంగా గౌరవ కలెక్టర్ శ్రీ ముజామిల్ ఖాన్ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కి టీఎన్జీవోస్ జిల్లా కమిటీ తరఫున మరియు ఐ డి ఓ సి ఉద్యోగుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అఫ్జల్ హసన్, సాగర్ తెలిపారు.

# సంక్షేమం, వ్యవసాయ శాఖ కేటాయింపులు సంతృప్తి కరం

- విద్య, వైద్యం, సాగునీటి రంగాలకు నిధులు పెంచాల్సింది
- బడ్జెట్‌పై సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమం, వ్యవసాయ రంగ కేటాయింపులు సంతృప్తికరంగా ఉన్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. గురువారం శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందించారు. సంక్షేమానికి రూ. 40వేల కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 72,669 కోట్లు కేటాయించడం ఆహ్వానించదగినదే అయినా మారిన పరిస్థితుల్లో మరిన్ని నిధులు కేటాయించాల్సి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వమే వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. సాగునీటి రంగానికి మరింతగా నిధులు పెంచాల్సి ఉందని ప్రసాద్ అభిప్రాయపడ్డారు. గత పదేళ్ల కాలంలో యావత్ తెలంగాణ నిధులన్ని కాళేశ్వరానికే మళ్లించడంతో అనేక ప్రాజెక్టులు నిధులు లేక అసంపూర్తిగా ఉన్నాయని ఈ ప్రభుత్వమైనా పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని ప్రసాద్ కోరారు. గృహజ్యోతి, ఉచిత బస్సు, మహిళా శక్తి పథకాలకు నిధులు కేటాయించడం ఆహ్వానించదగిన పరిణామమన్నారు. విద్యా రంగానికి, ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు కేటాయింపులు పెంచాలని ప్రసాద్ కోరారు. గత ప్రభుత్వం చేసిన అప్పులే ఇప్పుడు రాష్ట్రానికి శాపాలుగా మారాయని, వడ్డీ చెల్లింపులకే ఎక్కువ మొత్తం ఖర్చు చేయాల్సి వస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర అప్పు పెరుగుతుండడం ఆందోళనకరమైన విషయమని రూ. 75,877కోట్ల అప్పు భవిష్యత్తు తరాలపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని ప్రసాద్ అభిప్రాయపడ్డారు.

## భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేతలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2024-25వార్షిక బడ్జెట్ లో రూ. 72,659 కోట్లు రూపాయలు వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తు అన్నదాతలకు అలంబనగా నిలుస్తు ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ నూటికి నూరు శాతం రైతు పక్షపాత బడ్జెట్ గా ప్రవేశపెట్టినందుకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కని హైదరాబాద్ ప్రజా భవన్ లో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళ కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డుపై గుంటలను పూడ్చిన రాఘవపురం యూత్...

- అభినందనలు తెలిపిన ఎస్సై నాగుల మీరా



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** మండలం పరిధిలో వెంకటాయపాలెం టు చింతకాని వెళ్లే ప్రధాన రహదారి పై ఏర్పడిన గుంటలను చింతకాని ఎస్ఐ నాగుల్ మీరా సూచనల మేరకు రాఘవపురం యూత్ ఆధ్వర్యంలో పూడ్చటం జరిగిందని తెలిపారు నిత్యం రద్దీగా ఉండే రోడ్డు రాఘవపురం బస్టాండ్ దగ్గర మిషన్ భగీరథ పైపులైన్లు కొరకు తీసిన గాడి కృంగిపోయి రోడ్డుపై పెద్ద గుంటలుగా ఏర్పడ్డది , ఆ ప్రాంతంలో ప్రయాణికులు రాకపోకలకు అంతరాయం కలిగి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి రాత్రిపూట వెళ్లే ప్రయాణికులకు అత్యంత ప్రమాదకరంగా మారింది ప్రతిరోజు ఒకరు ఇద్దరు క్రిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయి గుంట పడిన ప్రదేశాన్ని కంకర, డస్ట్, మట్టి పోసి రోడ్డు లెవెల్గా చేయడం జరిగింది, ఇలాంటి మంచి కార్యక్రమం చేసినందుకు రాఘవపురం యూత్ పిల్లలను చింతకాని ఎస్ఐ షేక్ నాగుల మీరా అభినందనలు తెలిపారు వాహనదారులు బ్రేక్ వేయకుండా సురక్షితంగా వెళ్లేందుకు ఎలాంటి గుంటలు లేకుండా చేసిన యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో అబ్బూరి మహేష్, దొబ్బల జగదీష్, మామిళ్ళపల్లి రాజేష్, పుట్ట బంతి సుదర్శన్, కొత్తకొండ్ల మురళి, ధర్మపురి నాగేశ్వరరావు, పాలకుర్తి సుదర్శన్, సింగారపు కోటి, సురేష్, చలమల నరేష్, సామల అఖిల్, దొబ్బల వెంకటేశ్వర్లు, ఉపేందర్, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

- రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు ఎస్ఎఫ్ఐ పిలుపు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3 శాతం ఇది గత ఓటాన్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువ.గత బడ్జెట్లో విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించింది. అది ప్రస్తుతం 21,292కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ప్రస్తుత ప్రభుత్వ విద్య యే మాత్రం అభివృద్ధి కాదని ఎస్ఎఫ్ భావిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పినది.కానీ దాని ఊసు ఈ బడ్జెట్లో లేదు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారు.దాని గురించి చర్చే లేదు. యూనివర్సిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500 కోట్లతో ఎలా సాధ్యం అవుతుంది. వీటిలో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ 200 కోట్లు పోనూ 300 కోట్లు పలహారం పంచినట్లు పంచారు. యూనివర్సిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్సిటీలు నోచుకోవు. ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తుంది. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలనలో యూనివర్సిటీలు దెబ్బతి న్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్,భవనాలు, ఖాళీల భర్తీ, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్సి టీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. ఉస్మానియా కు 1000కోట్లు,మహిళ యూనివర్సిటీఅభివృద్ధి కోసం. 500 కోట్లు నిధులు నిర్వహణ, బాసర ఐఐఐటి అభివృద్ధి, అలాగే ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్సిటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ యూనివర్సిటీలు అభివృద్ధి కోసం 500కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్సిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు. ఒక్క ఉస్మానియా యూనిర్సిటీకే 350 కోట్లు పైగా నిర్వహణకు అవసరం. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీయుహెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యూనివర్సిటీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ, వెటర్నరీ, హార్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటిల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్తావన లేదు. పాఠశాల విద్యారంగంలో ఖాళీలు భర్తీ ,మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు, మౌలిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని ఎస్ఎఫ్ ఐ భావిస్తోంది. గురుకులాలు నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవు ఇప్పటికే రాష్ట్రంలో 800 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌలిక సదుపా యాలు లేవు. ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్స్ 7 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసిన స్పష్టమైన నిధులు లేవు. అందుకే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15 % పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.3% నిధులు మాత్రమే కేటాయించారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. ఈ కేటాయింపులు నిరసనగా రేపు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు పిలుపునిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షు, కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి. నాగరాజు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మాటూరుపేట వైద్యాధికారి డాక్టర్ హెచ్ వీరబాబు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మాటూరు పేట లో జ్వర సర్వే, డి వాటరింగ్ ప్రాధాన్యతపై ఆరోగ్య అవగాహన కల్పించడం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ వీరబాబు గృహ సర్వేలో గుర్తించిన అనారోగ్య బాధితులకు రక్త నమూనాలను సేకరించడం జరిగినది. మల్లవరం గ్రామంలో సిరిపురం ఎం ఎల్ హెచ్ పి ప్రదీప్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించి వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓశరత్ బాబు, హెల్త్ సూపర్వైజర్ భాస్కర్ రావు, మరియరాణి,సుజాత, ఝాన్సీ, మాటూరు మహిళా ఆరోగ్య కార్యకర్త ఎం తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు మరియమ్మ, సృజనకుమారి,ఎం వెంకటలక్ష్మి, సుజన పాల్గొన్నారు.

# పాల్వంచ సొసైటీలో 1.26 కోట్ల రైతు రుణమాఫీ

- రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ, కెరటం న్యూస్ ప్రతినిధి:** పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా 436 మంది రైతులకు రూ. 1.26 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని, అట్టి రైతులకు తిరిగి రుణాలు ఇవ్వనున్నామని, రైతులు ఆగష్టు 5 తేదీ లోపు సొసైటీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం సొసైటీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, వ్యవసాయ శాఖ, డీసీసీబీ బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సొసైటీ ద్వారా 1832 మంది రైతులకు 5 . 35 కోట్ల రూపాయల రుణమాఫీ సిఫార్సు చేశామని అన్నారు. దానిలో 1 లక్షల రూపాయల లోపు రైతులకు 1 .26 కోట్ల మాఫీ పాస్ బుక్ వుంది అయిందని,



రుణమాఫీ రాని రైతులు సొసైటీ కార్యాలయంలో సిబ్బందిని సంప్రదించి, సంబంధిత పత్రాలను సమర్పించాలన్నారు. రుణమాఫీ పొందని రైతులు తమ పాస్ బుక్, ఆధార్ కార్డులు సొసైటీ కార్యాలయంలో ఇవ్వాలని కొత్వాల అన్నారు.

**కొత్త రుణాలకు దరఖాస్తుకు ఆగష్టు 5 తేదీ వరకు గడువు**

రుణమాఫీ పొంది కొత్త రుణాలు తీసుకునే రైతులు ఆగష్టు 5 తేదీ వరకు సొసైటీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, పరిశీలన నిమిత్తం ఒరిజినల్ పట్టాదార్ పాస్ బుక్, ప్రస్తుత 1 - బి, ధరణి, ఈసీ, పాస్ బుక్, ఆధార్ కార్డు (కలర్ జిరాక్స్), బ్యాంకు ఖాతా బుక్, 4 ఫోటోలు ఇవ్వాలని కొత్వాల అన్నారు. రైతులు సొసైటీ ద్వారా చేపట్టే అన్ని రకాల సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు.

ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, మండల వ్యవసాయ శాఖా అధికారి శంభో శంకర్, డీసీసీబీ బ్యాంకు మేనేజర్ స్వప్న, సూపర్ వైజర్ సురేష్, సొసైటీ డైరెక్టర్లు బుడగం రామ్ మోహన్ రావు, కనగాల నారాయణరావు, జరబన సీతారాంబాబు, చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి మధుసూదన్ రావు, బర్ల వెంకటరమణ, సీతఈడ లక్ష్మి నారాయణ, సిబ్బంది సురేందర్ రెడ్డి, లక్ష్మి, శోభా రాణి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆర్థికాభివృద్ధికి అద్దం పట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్

- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య హర్షం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ అందరికీ కూడా ఆమోదయోగ్యంగా ఉందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అన్నారు. ఆరోజు ఏదైతే మాట ఇచ్చారో 6 గ్యారంటీలో అమలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ద్వారా అర్థం అవుతుందని సౌజన్య అన్నారు. దాని ఫలితమే బడ్జెట్ ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా అన్ని రంగాలలో కూడా ఎదగాలి అని దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దానికి నిదర్శనమే మహిళా క్యాంటీన్లకైతే ఏంటి మహాలక్ష్మి పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయించడం పేదలకు మధ్యతరగతి వాళ్లకు మహిళలకు నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులకు అందరికీ కూడా ఆమోదయోగమైనటువంటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పామాయిల్ సాగు సబ్సిడీ రైతులు బ్యాంకు ఎకౌంట్స్‌కి జమ చేయాలి

- రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యావన శాఖ అధికారులకు వినతి



**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి:** పామాయిల్ సాగు సబ్సిడీ రైతులు బ్యాంకు ఎకౌంట్స్ కి జమ చేయాలి అని గురువారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ డబ్బులు విడుదల చేసిన రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయకుండా ఉండటం సహేతుకం కాదు అన్నారు. కొణిజర్ల, ఖమ్మం అర్బన్, ఏన్కూరు మండలాల్లో పామాయిల్ తోటలు ఉద్యాన శాఖ అధికారులు పరిశీలించి తగు సూచనలు చేయాలని, కొందరు రైతులు తాము సాగుచేసిన తోటలు కాపుకి రావడం లేదు అని భయ ఆందోళన చెందుతున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, గోపవరం సొసైటి డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, ఎస్ నవీన్ రెడ్డి,ప్రతాపనేని వెంకటేశ్వరరావు,మందనపు రవీంద్ర వేములపల్లి సుధీర్, నల్లమోతు శ్రీనివాసరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## ఏఎస్ డబ్ల్యు ఓ శ్రీలతకు ఘన సన్మానం






**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం డివిజన్ సహాయ సంక్షేమ అధికారిగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఏ శ్రీలత కు టీహెచ్ డబ్ల్యు ఓ ఎస్ ఫోరమ్, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు, కోటపాటి రుక్మారావు అధ్యక్షతన ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహం (బి) ఖమ్మం నందు ఈరోజు ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ,. ఏఎస్ డబ్ల్యు ఓ శ్రీలత గత ఏడున్నర సంవత్సరాలుగా ఖమ్మం డివిజన్లో తమ విధులు సక్రమంగా నిర్వర్తించారు, ఖమ్మం డివిజన్ ను అన్ని రంగాల్లో ముందుకు నడిపించారు, బదిలీ అయిన చోట కూడా మంచిగా పని చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ శ్రీలత ఖమ్మం వచ్చిన సందర్భంలో స్వర్గీయ తుమ్మలపల్లి రామారావు వారికి వెన్నుదన్నుగా ఉండి ముందుకు నడిపించారు, ఆ స్ఫూర్తితో మరియు కస్తాల సత్యనారాయణ గారి ఆశీస్సులతో,. శ్రీలత మేడం ఖమ్మం డివిజన్ ని, జిల్లాలోనే ఆదర్శంగా ముందుకు నడిపించారు, భవిష్యత్తులో మంచి ప్రమోషన్ తీసుకొని గొప్ప పేరు తెచ్చుకోవాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలందరూ శ్రీలత డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను కొనియాడటం జరిగింది. సందర్భంగా బదిలీపై వెళ్లిన హెచ్ డబ్ల్యు ఓ మాధవిని కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి హెచ్ డబ్ల్యు ఓ ఎస్ ఫోరం ఖమ్మం జిల్లా కార్యదర్శి యన్.నాగేశ్వరరావు, అసోసియేటెడ్ అధ్యక్షులు యం.వీరయ్య, ఖమ్మం ఇన్చార్జి ఏఎస్ డబ్ల్యు ఓ అబ్దుల్ రహూఫ్, వసతి గృహ సంక్షేమ అధికారులు, కొత్త వెంకటేశ్వర్లు, కె.మురహరి, ఎస్.వెంకటరెడ్డి, టి.స్టాలిన్, యన్.విజయ,. యం.విజయలక్ష్మి, యం.కోమలి, బేగం, అబ్దుల్ సత్తార్, జి.వినోద, మాధవి, జి.వరలక్ష్మి, ఆర్.నాగరాజు, అన్వర్, ఓదెలు ,శ్రీధర్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో సెకండ్ హ్యాండ్ వెహికల్స్ షోరూంను పరిశీలించిన టౌన్ ఎస్ఐ సంధ్య






**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మధిరలో దొంగ బండ్లు కొని అమ్ముతున్నట్లు సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించిన పోలీస్ సిబ్బంది. సరైన పత్రాలు లేకుండా కొనుగోలు చేసిన కానీ అమ్మిన బండిని సీజ్ చేస్తామని తెలిపారు. మధిరలో ఇటీవల కాలంలో బైక్ దొంగతనాలు జరుగుతుండటం వలన ఈ బైకులను సెకండ్ హ్యాండ్ షో రూమ్ లోకి తీసుకొచ్చి అమ్ముతున్నారని సమాచారం మేరకు సెకండ్ హ్యాండ్ షో రూమ్ లో బైకులను పరిశీలించి వాటికి సరైన పత్రాలు ఉన్నవా లేవా అని టౌన్ ఎస్ఐ సంధ్య సెకండ్ హ్యాండ్ వెహికల్ షోరూం లను సిబ్బందితో పరిశీలించటం జరిగింది. సెకండ్ హ్యాండ్ షోరూం యజమాలకు ఎవరైనా అపరిచిత వ్యక్తులు బండి తీసుకువచ్చి అమ్మితే మధిర టౌన్ పోలీస్ స్టేషన్ కు వెంటనే తెలియజేయాలన్నారు. బండి కాగితాలు లేకుండా టు వీలర్ వెహికల్స్ ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయొద్దని సెకండ్ హ్యాండ్ వెహికల్స్ షోరూం యజమానులకు తెలియజేశారు.మధిరలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు పలు వీధుల్లో తిరుగుతూ ఉంటే వెంటనే టౌన్ ఎస్ఐ సెల్ నెంబర్ కు 8712659160 ఫోన్ చేసి చెప్పమన్నారు.
సెకండ్ హ్యాండ్ షో రూమ్ లో ఉన్న బైకులు డీటెయిల్స్ 24 గంటల లోపల సబ్మిట్ చేయాలని షోరూం యజమానులకు తెలియజేసినారు
బైక్ అమ్మిన వ్యక్తి వివరాలు ఆధార్ కార్డు జిరాక్స్ లు బండికి సంబంధించిన సరైన పత్రాలు మొత్తం కూడా 24 గంటల్లోపులో పోలీస్ స్టేషన్ కు పత్రాలు అందజేయవలసిందిగా కన్సల్టెన్సీ యజమానులకు చెప్పారు.

## జనరంజక బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు నాటికి 75577కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి గత దశాబ్దకాలం పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం 6లక్షల 71వేల కోట్ల అప్పులు చేసి అప్పుల కూపంలో నెట్టినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం చక్కటి ఆర్థిక క్రమశిక్షణతో భట్టి విక్రమార్క తెలంగాణ పూర్తి స్థాయి బడ్జెట్ 2లక్షల 91 వేల 159 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్, దేశానికి వెన్నుముక రైతన్న, రైతే రాజు అని నిజం చేస్తూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ అన్నదాతలకు ఆలంబనగా నిలుస్తూ ప్రజాప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నూటికి నూరుశాతం రైతు పక్షపాత బడ్జెట్ అని అదే విధంగా అన్ని వర్గాల సంక్షేమాన్ని కోరుతూ అన్నివర్గాల ప్రజలకు, మహిళామణులకు, వివిధ రంగాలకు సమన్యాయం పాటించి జనరంజక, అభివృద్ధి , సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రజా ప్రభుత్వ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక , ఇంధన శాఖా మాత్యులు భట్టి విక్రమార్క కి మంత్రి వర్యులు అందరికి ధన్యవాదాలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.